విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.16.08.2018.**

# మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితునికి జైలు శిక్ష మరియు జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.241/2017 సెక్షన్ 354 ఐ.పి.సి** కేసులో నిందితుడైన ప్రకాశం జిల్లా, టంగేడుమల్లికి చెందిన గూదురు అంకమ్మ రావు(42)కు ఈ రోజు అనగా ది.16.08.2018న 2వ అడిషినల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మోజిస్ట్రేట్ కోర్టులో నేరం ఋజువైనందున నిందితునకు ఆరు నెలలు జైలు శిక్ష మరియు రూ.200 జరిమాన విధించడం జరిగింది.

విచారణలో...పశ్చమ గోదావరి జిల్లా, ఏలూరు, కంద్రగూడెంకు చెందిన జల్లా లక్ష్మీ(22) ఏలూరు గవర్నమెంట్ హాస్పటల్‌లో పాపకు జన్మనీవ్వగా, పుట్టిన పాప అనారోగ్యం కారణంగా విజయవాడ పాత గవర్నమెంట్ హాస్పటల్‌కు తీసుకుతన వెళ్ళమని చెప్పగంతో ది.13.08.2017వ తేది జాయిన్ అవ్వగా అదే రోజు రాత్రి 10.00 గంటల సమయంలో రోగులు విశ్రాంతి తీసుకును రూములో పడుకొనగా పై నిందితుడు ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించి నట్లు గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు గవర్నర్‌పేట ఎస్.ఐ శ్రీ.రవీంధ్ర బాబు గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన ప్రకాశం జిల్లా, టంగేడుమల్లికి చెందిన గూదురు అంకమ్మ రావు(42)పై కేసు నిరూపించ బడటంతో, ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున శ్రీమతి ఆర్.గీత గారు, సి.యమ్.ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, ఆరుగురు సాక్షులను విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, 2వ అధిషినల్ ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి జి.రాజేశ్వరీ గారు, ఈ రోజు అనగా ది.16.08.2018న నిందితునికి ఆరు నెలలు జైలు శిక్ష మరియు రూ.200 జరిమాన విధించడం జరిగింది.

---xx---